341)భైరవి

ప॥ ఎవ్వరినేర్పులు జెప్ప విందు నేది। రవ్వసేయక జీవుల రక్షించవయ్యా॥

చ॥ తలపోసి తలపోసి ధ్యానముసేతురు నిన్ను।యెలమి నింతని నిశ్చయింపలేరు।
పలుమారు నీగుణాలుపైకొని నుతింతురు। కొలదివెట్టుచు మీగుఋతు లెంచలేరు॥

చ॥ పొదిగి పొదిగి నిన్ను బూజలెల్లా జేతురు। యెదుట నీశ్రీమూర్తి యెఋగలేరు।
వెదకి వెదకి సారె విందురు నీకతలెల్లా। పదిలపు నీభక్తిపట్టగలేరు॥

చ॥ నిక్కి నిక్కి చేతులెత్తి నీకు మొక్కుదురుగాని। మక్కువ నీమహిమ నమ్మగలేరు।

*******************************************************************************



*******************************************************************************

యిక్కడ శ్రీవేంకటేశ యిటు నీకరుణచేత। తక్కక నిన్ను సేవించి తెలియలేరు॥